## 13 నుంచి 'పుట్ట మదన్న కప్'
# క్రికెట్ టోర్నమెంట్

మహదేవపూర్, అక్టోబర్ 8 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 13 నుంచి సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు ఎండీ అలీంఖాన్ పర్యవేక్షణలో మండల స్థాయి 'పుట్ట మదన్న కప్' దసరా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించనున్నట్లు ఆదివారం వారు ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ. 20 వేలు, ద్వితీయ బహుమతి రూ. 10 వేల నగదు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల జట్లు 7997744779, 9177760852, 9701391684 నంబర్లలో సంప్రదించాలని వారు సూచించారు.


సీసీ కెమెరాల ఆవశ్యకతపై వివరిస్తున్న ఎస్సై అభినవ్

## సీసీ కెమెరాలతో నిరంతర నిఘా

కాటారం, అక్టోబర్ 8 : సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంటుందని ఎస్సై అభినవ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఒడిపిలవంచ, కొత్తపల్లి గ్రామాలను ఆయన సందర్శించి ప్రజలతో మాట్లాడారు. గుడుంబా, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరరించారు. నేరాల నియంత్రణను ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. అందుకోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. రానున్న ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించాలని కోరారు. ఆయన వెంట ప్రొబెషనరీ ఎస్సై ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నూతన అటవీ చట్టాన్ని ఉపసంహరించాలి

మహాముత్తారం, అక్టోబర్ 8 : కేంద్రం తెచ్చిన నూతన అటవీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. ఈ నెల 10 ప్తంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం నిరసన తెలిపారు. జీవో నంబర్ 3ని రద్దు చేయడం వల్ల ఆదివాసీ గిరిజనులు ఉద్యోగాలకు దూరం అవుతున్నారని అన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నూతన చట్టం మూలంగా పర్యావరణానికి, ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. అటవీ ప్రాంతంలోని గూడేలు అటవీ గెంటివేయబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోలం చిన్న రాజేందర్, తోట చందన, రాజేశ్వరి, రామినేని శ్రీలత, మల్లక్క, రాజక్క, పోషక్క, కండెల లక్ష్మి, పవన్ తదితరులు పాల్గొన్నారు.


స్వయం సహాయక సంఘాలతో మాట్లాడుతున్న వీవోఏలు

## గ్రామాల్లో సంకల్ప్ సప్తాహ్ ఉత్సవాలు

పలిమెల, అక్టోబర్ 8 : మండలంలోని సర్వాయిపేట, మోదేడు, ముకునూరు తదితర గ్రామాల్లో సంకల్ప్ సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సమృద్ధి దివస్ జీవనోపాధి ఉత్సవాలను ఏపీఎం రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ మార్కెటింగ్, ప్రభుత్వ పథకాలపై స్వయం సహాయక సంఘాలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీవోఏలు పాల్గొన్నారు.

## అంగడి బజారుకు తీరిన నీటి సమస్య

కాటారం, అక్టోబర్ 8 : కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగడి బజారులో నీటి సమస్య తీరింది. ప్రజల కోరిక మేరకు సర్పంచ్ తోట రాధమ్మ, ఎంపీటీసీ తోట జనార్దన్ స్పందించి మండల పరిషత్ నిధుల నుంచి బోరు వేయించారు. నీటి సమస్యను పరిష్కరించినందుకు జడ్పీ చైర్మన్లు పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణి, సర్పంచ్, ఎంపీటీసీలకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జోడు శ్రీనివాస్, వార్డు సభ్యులు గంట శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.


బోరు వేయిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

# మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

■ భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి


మహబూబ్‌పల్లిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాతున్న సెగ్గం వెంకటరాణి, కటకం జనార్దన్

కృష్ణకాలనీ, అక్టోబర్ 8 : జిల్లా కేంద్రంలోని మున్సిపల్ స్టేడియంలో సోమవారం నిర్వహించనున్న మంత్రి కేటీఆర్ సభను విజయవంతం చేయాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ప్రజలను కోరారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన సమీకృత కలెక్టరేట్, పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించడంతో పాటు డబుల్ బెడ్రూం, దళితబంధు, గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంత్రి కేటీఆర్ అందించనున్నారు. అనంతరం జరిగే సభలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో వెంకటరాణి, జనార్దన్ ఆయా వార్డుల కౌన్సిలర్ల అధ్యక్షతన ఆదివారం సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు బొట్టు పెట్టి సభకు ఆహ్వానించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్ రెడ్డి, జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, ఆయా వార్డుల కౌన్సిలర్లు ఆకుదారి మమతా రాయమల్లు, పిల్లలమర్రి శారదా నారాయణ, ఎడ్ల మౌనికా శ్రీనివాస్, కొక్కుల స్వరూపరాణీ తిరుపతి, నూనె రాజు పటేల్, బద్ది సమ్మయ్య, తొట్ల సంపత్, సంకటి మొగిలి, బానోత్ రజితా జుమ్ములాల్, మంగళపెల్లి తిరుపతి, దార పూలమ్మ, ముంజంపెల్లి మురళీధర్, నాగుల శిరీషా దేవేందర్ రెడ్డి, రజితా శ్రీనివాస్, చల్లా రేణుక, జక్కం రవి కుమార్, ముంజాల రవీందర్, మేకల రజితా మల్లేశ్, శిరుప అనిల్, సజ్జనపు స్వామి, పానుగంటి హారికా శ్రీనివాస్, మాడ కమలా లక్ష్మారెడ్డి, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్ రెడ్డి, సింగనవేణి విజేతా చిరంజీవి యాదవ్, ఆయా వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు, గండ్ర యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మీ బరాజ్‌లో వరద ప్రవాహం

## లక్ష్మీ బరాజ్‌కు
# స్వల్పంగా పెరిగిన వరద

మహదేవపూర్, అక్టోబర్ 8 : మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న లక్ష్మీ బరాజ్‌కు వరద ప్రవాహం స్వల్పంగా పెరిగింది. శనివారం బరాజ్ ఇన్‌ఫ్లో 35,650 క్యూసెక్కులుండగా, ఆదివారం 40,300 క్యూసెక్కులకు పెరిగింది. బరాజ్‌లోని 23 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో దిగువకు నీటిని వదులుతున్నట్లు భారీ నీటిపారుదల శాఖ డీఈఈ సురేశ్ తెలిపారు. బరాజ్ ప్రస్తుత నీటి మట్టం 2.90 మీటర్లుగా ఉందని ఆయన వెల్లడించారు.


కుట్టు మిషన్లు అందజేస్తున్న జడ్పీటీసీ సాగర్

## కుట్టు మిషన్ల అందజేత

చిట్యాల, అక్టోబర్ 8 : మండలంలోని నైన్‌పాక, భావుసింగ్‌పల్లి, జడల్‌పేట, వరికోల్‌పల్లి గ్రామాల డ్వాక్రా మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను జడ్పీటీసీ గొర్రె సాగర్ ఆదివారం పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం జడ్పీటీసీ జన్మదినాన్ని పురస్కరించుకుని మహిళలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం మంజుల, సర్పంచులు తొట్ల లక్ష్మి, దామెరబోయిన నారాయణరావు, కామిడి రత్నాకర్‌రెడ్డి, పెండెం సాంబమూర్తి, అజ్మీరా కిరణ్‌నాయక్, సీసీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 8 : జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి కేటీఆర్ జిల్లా కేంద్రంలో నిర్మించిన సమీకృత కలెక్టరేట్, పోలీస్ శాఖ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రజావాణిని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించి ఫిర్యాదులు అందజేసేందుకు కలెక్టరేట్‌కు రావొద్దని కలెక్టర్ కోరారు.

# పుట్టింటి కానుకగా బతుకమ్మ చీరెలు

కృష్ణకాలనీ, అక్టోబర్ 8 : తెలంగాణ ఆడపడుచులకు ప్రతి ఏటా బతుకమ్మ పండుగకు సీఎం కేసీఆర్ చీరెలను పుట్టింటి కానుకగా అందజేస్తున్నారని భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని కాశీంపల్లిలో వైస్ చైర్మన్ కొత్త హరిబాబుతో కలిసి బతుకమ్మ చీరెలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, ధనిక అనే తేడా లేకుండా అన్ని వర్గాల ఆడపడుచులు నూతన వస్త్రాలు ధరించి, సంతోషంగా పండుగ జరుపుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం చీరెలను అందజేస్తున్నదన్నారు. కార్యక్రమంలో మేకల సంపత్ కుమార్, మంగళపెల్లి తిరుపతి, మోకిడి అశోక్, గండి శ్రీనివాస్ గౌడ్, బండారి రవి, పుట్ట రవీందర్, సేనాపతి, రమేశ్, అశోక్, నరేశ్, దేవేందర్, మాడ ప్రతాప్ రెడ్డి, గండి చిరంజీవి, యుగేంద్రాచారి, బేతు రమేశ్, నలిగేలి సతీశ్ కుమార్, రాజయ్య, మదన్ మోహన్, రాజు, జనగాం శ్రీనివాస్, రమాదేవి, కొత్తపల్లి పద్మావతి తదితరులు పాల్గొన్నారు. కాగా, జిల్లా కేంద్రంలోని భాస్కర్ గడ్డ సమీపంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను వెంకటరాణి, కటకం జనార్దన్ పరిశీలించారు.


గణపురం : చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ నగేశ్

**గణపురంలో..**

గణపురం : మండలంలోని కర్కపల్లి గ్రామంలో సర్పంచ్ పొట్ల నగేశ్ ఆదివారం మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రామ్ నర్సింహారావు, పొట్ల కిష్టయ్య, తమ్మినేని రామారావు, సత్యం, భరత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

## గుర్రం ఆశయాలను కొనసాగించాలి

వెంకటాపురం (నూగూరు), అక్టోబర్ 8 : మండల కేంద్రంలో దివంగత సీపీఎం నాయకుడు గుర్రం వెంకటేశ్వర్‌రావు 13వ వర్ధంతి సభను ఆదివారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ గుర్రం వెంకటేశ్వర్‌రావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కుమ్మరి శ్రీను, గ్యానం వాసు, గుర్రం పుల్లారావు, వంకా రాములు, చిట్టెం ఆదినారాయణ, కట్ల చారి తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి రైళ్లు యధాతథం

కాజీపేట, అక్టోబర్ 8 : సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని కాజీపేట రైల్వే జంక్షన్–బల్లార్ష రైల్వే సెక్షన్‌ల్లో కొన్ని నెలలుగా రద్దు చేసిన, కుదించిన పలు ప్యాసింజర్ రైళ్లను తిరిగి ఈ నెల 10 నుంచి యధావిధిగా నడిపిస్తున్నట్లు అధికారులు ఆదివారం తెలిపారు. కాజీపేట–సిర్‌పూర్ టౌన్‌ల మధ్య నడిచే రైలు నంబర్ 17003 రామగిరి ప్యాసింజర్ (మెమొ) రైలును ఈ నెల 10 నుంచి, బలార్ష– కాజీపేట రైల్వే జంక్షన్ల మధ్య నడిచే రైలు నంబర్ 17004 రామగిరి ప్యాసింజర్ (మెమొ) రైలును 11 నుంచి, భద్రాచలం రోడ్డు– బలార్ష మధ్య నడిచే 17033 సింగరేణి ప్యాసింజర్ రైలును 11 నుంచి, సిర్‌పూర్ టౌన్– భద్రాచలం రోడ్డుల మధ్య నడిచే 17034 సింగరేణి ప్యాసింజర్‌ను ఈనెల 10 నుంచి నడుపుతున్నట్లు తెలిపారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

కాటారం, అక్టోబర్ 8 : మండల కేంద్రానికి చెందిన రామిళ్ల మల్లేశ్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మండల పార్టీ అధ్యక్షుడు తోట జనార్దన్, నాయకులు జోడు శ్రీనివాస్, అశోక్, బొడ్డు బాపు ఆదివారం పరామర్శించి రూ. 2 వేల ఆర్థిక సాయం చేశారు. అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళను సైతం పరామర్శించి, పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా రూ. 2 వేల ఆర్థిక సాయం అందించారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

గోవిందరావుపేట, అక్టోబర్ 8 : మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. సోమవారం సాయంత్రంలోగా ఆయా శాఖల అధికారులు పూర్తి స్థాయి నివేదికను కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో సూచించారు.